స్వాతి అనిల్ అవార్డ్ పొందిన నవల

# నైవేద్యం

మరి రెండు నవలికలు



సింహప్రసాద్

# నైవేద్యం

(మరి రెండు నవలికలు)

రచన

## సింహప్రసాద్


## శ్రీశ్రీ ప్రచురణలు

401, మయూరి ఎస్టేట్స్, టెంపుల్ బస్టాండు దగ్గర,
కె.పి.హెచ్.బి. హైదరాబాద్ - 500 072
ఫోన్: 23157608

**నైవేద్యం**
మరి రెండు నవలికలు
**సింహప్రసాద్**
© రచయిత

ముద్రణ:
**నవంబరు 2007**

వెల: రు. 60/-

డి.టి.పి:
**బి. రత్నకుమారి**

కవర్ డిజైన్ & ప్రింటర్స్:
**అనుస్వర క్రియేషన్స్**
సంజీవరెడ్డినగర్, హైదరాబాద్.
ఫోన్: 98485 49158

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ - 500 001

ప్రతులకు:
**విశాలాంధ్ర బుక్ హౌస్**
అన్ని బ్రాంచీల్లోనూ

## ఇందులో...

**నైవేద్యం**
(స్వాతి అనిల్ అవార్డ్ 1992 పొందిన నవల) 5

**హింస ధ్వని**
(స్వాతి మాసపత్రికలో ప్రచురితం)

**అనగనగా ఒక ఊరు**
(జ్యోతి మాసపత్రికలో ప్రచురితం)

# నైవేద్యం

"అప్పుడు ఆకాశం బ్రద్దలవ్వలేదు. భూమి చీలిపోలేదు. గాలి సుడిగాలిగా మారలేదు. ప్రకృతి స్తంభించలేదు. జనం హాహాకారాలు చెయ్యలేదు. రాణివాసపు సౌఖ్యాలని ఎడమ కాలితో తన్ని భర్తవెంట అడవికొచ్చి కదు ఇడుములపాలైన సీతామహాసాధ్వని శ్రీరామచంద్రుడు అగ్ని పరీక్షకు నిలవమంటే ఎవరూ అడ్డుచెప్పలేకపోయారు. ఏ శక్తీ అడ్డు రాలేకపోయింది. అంతా నిస్సిగ్గుగా, నిశ్శబ్దంగా వుండిపోయారు.

రావణుజంపిన రాజని ప్రణమిల్లిరో!

అయోధ్యనేలే రాజరాజని వెరచితిరో!

అసుర సంహరణకై అవతరించిన దేవరాజని భీతిల్లిరో!

రోసము మీసముగల మగ మహారాజని తలంచిరో!

ఒక్కరు పెదవి కదపలేదు.

కిక్కురుమనక వూరకుండినారు... శ్రీమద్రమారమణ గోవిందో హరి!

ఆ ప్రకారంగా ఎప్పుడైతే అంతా శ్రీరామచంద్రుని మాటకి మౌనముద్రతో ఆమోదం తెలిపారో అప్పుడా సాధ్వీమతల్లి ఏం చేసిందయ్యా అంటే –

పతికి మొక్కి ప్రజలకి మొక్కి

తల్లి భూదేవికి మొక్కి

అశరీరులైన ఆకాశదేవతలకు మొక్కి

భగభగమండే అగ్నికి మొక్కి

అగ్నిలో దుమికె సీత

అయ్యో!

అగ్నిపాలాయె పరమ పావనీ...!..."

సర్వం మరచి హరికథ వింటున్నారు గ్రామస్థులంతా.

అందరి గుండెలూ సీతమ్మ యెడ సానుభూతితో ఆర్ద్రమయ్యాయి. బాధతో మూల్గాయి.

స్టేజి ప్రక్కన కుర్చీలో కూర్చుని తిలకిస్తోన్న గ్రామపెద్ద సుబ్బన్న గారి గుండె చెరువయ్యింది. పైపంచెతో కళ్ళొత్తుకున్నారు.

ఇంతలో ఒకరొచ్చి "సీతమ్మ విరుచుకుపడిపోయింది" అని చెప్పేరు చెవిలో.

ఇంకా రామాయణంలోనే వున్న ఆయన "ఏ సీతమ్మరా" అనడిగారు.

"పిల్లావోరి సీతమ్మ"

"అరెరె-ఏవయ్యిందిరా"

"నవ్వారు పడుగు వేస్తూ విరుచుకుపడిపోయింది"

"అయ్యో ఎంతపని జరిగిందీ. నువ్వెళ్ళి డాక్టర్ని పిలుచుకురా" అంటూ లేచారు.

చేతికర్ర వూతంతో గబగబా అడుగులేశారు సుబ్బన్నగారు. సంగతి తెలీకపోయినా ఏదో జరిగుంటుందనుకుని ముగ్గురు నలుగురు అనుసరించారు. ఆయన ఊరికి సర్పంచే కాదు ఊరి తలలో నాలుక అని అందరికీ తెలుసు.

వీళ్ళు వెళ్ళేసరికి సీతమ్మని నులకమంచంమీద పడుకోబెట్టి సపర్యలు చేస్తున్నారు ఆడవాళ్ళు.

"సీతమ్మా – ఎలావుందే. అయినా అర్థరాత్రిపూట పడుగులేంటే" అంటూ కసురు కోబోయే మ్రింగేశారు – రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితనికి గుర్తొచ్చింది కాబోలు!

మంచం ప్రక్కనున్న ముక్కాలిపీట మీద కూర్చుంటూ "ఎలావుందే సీతమ్మా" అనడిగారు ఆప్యాయంగా తల నిమురుతూ.

ఆయన కంఠంలోని అనురాగానికో లేక ఆయన చల్లని స్పర్శకోగాని ఆమె కళ్ళనుండి జలజల రాలాయి కన్నీళ్ళు.

"ఛా వూరుకోవే. నీకేంగాదు. డాక్టరుకి కబురెట్టాను"

ఆమె పెదాలమీద శుష్క మందహాసం కదిలింది.

ఉలిక్కి పడ్డారాయన. అంత్యకాలం సమీపించిందని ఆమెకి తెలిసిపోయిందా? లేక ఈ బ్రతుకుచాలు – ఈ అనుభవం చాలని చావుని కోరుకుంటోందా?

బాధతో ఆయన ముఖం కమిలిపోయింది. జాలిగా చూశారు. ఆర్తిగా చూశారు.

సీతమ్మ ఊపిరందక పెనుగులాడుతోంది. జీవన్మరణాల మధ్యగల సన్నని గీతమీద ఆమె ప్రాణదీపం రెపరెపలాడుతోంది. ఏదో చెప్పాలని ఎంతగానో ప్రయత్నిస్తోంది గాని ఆమె అవయవాలేమీ సహకరించడంలేదు. ఒళ్ళంతా తడిసి ముద్దవుతోంది తప్ప నోట్లోంచి చిన్న శబ్దం కూడా వెలువట్టంలేదు.

ఆమె వేదనాస్థితి తెలిసీ ధైర్యం చెప్పేరు సుబ్బన్న. "ధైర్యంగా వుండవే. నా కళ్ళముందు పుట్టిందానివి నాకన్నా ముందు పోతావేంటిగాని గుండె నిబ్బరం చేసుకో. నీకింకా భూమ్మీద నూకలున్నాయే సీతమ్మా"

ఆమెలో ఎలాంటి మార్పూ రాలేదు. వినబడిందో లేదో. కాని వున్నట్టుండి చిత్రంగా మారిపోయాయామె ముఖకవళికలు. కళ్ళు ఏదో ఘోరం చూస్తున్నట్టుగా అయిపోయాయి. చెయ్యి ఎత్తాలని విశ్వప్రయత్నం, విఫలప్రయత్నం చేస్తోంది. శరీరమంతా బిగబట్టి ఏదో చెప్పాలని తపించి పోతోంది.

గుడ్డి వెలుగులో ఆమె యాతనని చూసి చలించిపోయారు. పరీక్షగా చూడగా కారణం స్ఫురించింది.

సీతమ్మ నుదుట రూపాయి బిళ్ళంత వున్న కుంకుమ బొట్టు ముచ్చెమటలకి సన్నగా కరుగుతోంది!

నుదుటికి పట్టిన స్వేదాన్ని పైపంచెతో తుడిచి బొట్టు సరిచేశారు.

కృతజ్ఞతగా చూసింది. ఆమె ముఖంలో ఎంతో రిలీఫ్ తొంగిచూసింది. గుప్పున వెలిగింది అలౌకిక తేజస్సు.

క్షణంసేపు నిశ్చింతగా కళ్ళు మూసుకుంది.

మెల్లగా కళ్ళు తెరచి ఆయన వంక ఏదో ఆశగా, ఆర్తిగా చూసింది. అర్థింపుగా చూసింది. మూగగా ప్రార్థిస్తూ చూసింది.

ఆమె కోరిక అర్థమైనట్టు ఆమె చేతిలో చెయ్యి వేశారు.

అది అభయహస్తం అనుకుంది.

నిశ్చింతగా, నిర్వికారంగా కళ్ళు మూసుకుంది.

అంతే.

ఆమెలోని హంస ఎగిరిపోయింది.

తల ప్రక్కకి ఒరిగిపోయింది.

ఎంతో జీవితాన్ని, ఎన్నో చావుల్ని చూసిన సుబ్బన్నగారు కదిలిపోయారు. శిలలా కూర్చుని ఆమెనే చూస్తుండిపోయారు.

ఎర్రగా అగ్నిశిఖలా వెలుగుతోంది కుంకుమబొట్టు!

'ఆడది ఎంత పిచ్చిది. పిడికెడు పసుపుకుంకాలకోసం బ్రతుకునే అర్పణ చేసుకుంటుంది!' అనుకున్నారు.

డాక్టరొచ్చాడు.

"సాయం పట్టు డాక్టరూ చాపమీద పడుకోబెట్టేద్దాం"

అంతా ఉలిక్కిపడి చూశారా మాటలకి. గబగబా మూగారు.

కట్టెలా పడివుంది సీతమ్మ.

శవాన్ని మంచమీంచి దింపి చాపమీద పడుకోబెట్టారు. తల దగ్గర చిన్న ప్రమిద వెలిగించి పెట్టారెవరో. వార్త తెలిసి ఇరుగుపొరుగు వచ్చి చేరారు.

అంతా మౌనంగా వుండిపోయారు మాటలు రానట్టు.

అక్కడో శవం వున్నట్టేలేదు వాతావరణం.

ఇదే మరోచోట అయితే ఏడ్పులతో, పెడబొబ్బల్తో ప్రతిధ్వనించేది. కాని సీతమ్మ చావుకి చెమ్మగిల్లిన నయనాలేగాని ఏడ్చే కళ్ళు లేవు!

సుబ్బన్నగారికి ఆయన తల్లి బ్రతికున్న రోజుల్లో ఎప్పుడూ అనే మాటలు గుర్తొచ్చాయి.

ఆవిడకి ఆడసంతానంలేదు. ఎవరింట ఆడపిల్ల పుష్పవతి అయినా, పెళ్లి జరుగుతున్నా, పురుటికి పుట్టింటికొచ్చినా ఆమె ఎంతో ఇదైపోయేది.

"ఆడ నలుసులేని బతుకు పగవాళ్ళక్కూడా వుండకూడదురా"

"అదేంటమ్మా. అంతా వంశోద్ధారకులు కావాలని పూజలు చేస్తూంటారు. నువ్వేమో ఆడపిల్ల వుండాలంటావు"

"వాళ్ళంతా వెర్రిబాగులోళ్ళురా"

"అయితే పట్నాల్లో పెద్ద పెద్ద చదువులు చదివినోళ్ళ గురించి ఏమనుకోవాలి చెప్పు? కొన్ని ఇళ్ళల్లో ఆడపిల్ల పుడితే ఏడుస్తారంట. కొందరైతే కడుపులోనే చంపేస్తారంట."

"ఆడపిల్ల అక్కర వాళ్ళకేం తెలుసురా? ఒరే – రేపు నేను పోయాననుకో – నువ్వు పైకి ఏడుస్తావా? ఏడవ్వు. కోడలుపిల్ల ఏడుస్తుందా? ఊహూ–కొంగు నోట్లో కుక్కుకుంటుందంతే. అదే ఆడబిడ్డ వుంటే అమ్మా అంటూ ఘోల్లున గుండెలు పగిలేలా ఏడవదూ? చచ్చినప్పుడైనా అలా ఏడ్చేవాళ్ళు ఒక్కళ్ళూ లేని బతుకూ ఓ బతుకేనంట్రా?!"

నిట్టూర్చారు సుబ్బన్నగారు

తల్లి అన్న మాటలెంత పచ్చినిజాలో ఇప్పుడు తెలుస్తోంది.

బావురుమని ఏడ్చేవాళ్ళు లేని బ్రతుకెంత నికృష్టం!

"సుబ్బన్న మావా–జరగాల్సిందేంటి" ఒక పెద్దాయనడిగాడు.

"అయినోళ్ళకి కబురంపుదాం"

"వస్తారంటావా?"

"ఇలాటప్పుడైనా రాకపోతే వాళ్ళు మనుషులెలా అవుతారు?"

"ఎక్కడెక్కడో వున్నారు. కబురు చెప్పడం ఎలాగా?"

"ఉన్నపళాన బయల్దేరి రమ్మని ఫోన్ చేయిద్దాం"

ఫోన్ చెయ్యటంకాదు స్వయంగా మనిషెళ్ళినా ఎవరూ రారనుకున్నారంతా. అయినా సుబ్బన్నగారికెదురు చెప్పలేదెవరూ. వాళ్ళకాయనమీదున్న గౌరవాభిమానాలలాటివి మరి.

ఇద్దరు కుర్రాళ్ళని పిలిచి అంతా వివరించి చెప్పి పోస్టాఫీసుకి పంపించారు సుబ్బన్నగారు.

సీతమ్మ జీవనయాత్ర గురించి ఆలోచిస్తూ చిస్తూ సీతమ్మ సీతగా వుండే రోజుల్లో కెళ్ళిపోయారాయన.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2078**

* * *

**Read other books of Mr. Simha Prasad @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Simha+Prasad&id=733**